ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాజువల్ 249 సెం. మీ. వరకు సెం. మీ	రు	4-00
కంట్రాక్టు 250 సెం మీ. 12 నెలలకు		3-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.	రు.	4-00
ప్యానల్స్, క్యాజువల్	రు.	30/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు	రు.	25/-

(సర్‌చార్జి 10% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంటు మేనేజర్

లక్ష్మి తెలుగు డిపోయల్ గైడ్
తెలుగు డిపోయల్ రెండవ గ్రూపునకు పేపర్ వారీగా గైడు తయారైనది అభిమన్యు వివాహము-బభ్రవాహ-హరిశ్చంద్ర చరిత్రల పెద్దపులతో సహా మొదటిపేపరు గైడు వెల రు 7-50 రెండవ పేపరు గైడు వెల రు 5-00. మూడవ పేపరు గైడు వెల రు 4-00. కావలసిన గైడ్ల విలువను మనియార్డరు చేయండి పోస్ట్ ఖర్చు లేకుండా పంపగలము
లంకా విశ్వనాథశాస్త్రి
అంగరవారివీధి, నరసరావుపేట, పి ఒ.గుంటూరుజిల్లా(ఎ.పి)
(ARTEX)

సంపుటి: 13 సంచిక 250 • సికిందరాబాద్ 4—7—1973 బుధవారం • 6 పేజీలు: 14 పైసలు

పాకిస్తాన్‌తో ఈ నెలలోనే ఢిల్లీలో అధికారులస్థాయి చర్చలకు ప్రతిపాదన

మనవిధానంరూపొందించడానికై ఢాకాకు రెండురోజులలో ప్రధాని ప్రత్యేకదూత హక్సర్ పయనం

న్యూఢిల్లీ, జూలై 3 (యు ఎన్ ఐ పి టి ఐ)

భారత-పాకిస్తాన్ దేశాలమధ్య అధికారుల స్థాయి చర్చలు ఈనెలలో ఢిల్లీలో జరగాలని విదేశాంగమంత్రి శ్రీస్వరణ్ సింగ్ సూచించినట్టు తెలుస్తున్నది

పాకిస్తాన్ రక్షణ, విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీఅజీజ్ అహ్మద్ గత జూన్ 23వ తేదీన వ్రాసిన లేఖకు శ్రీ స్వరణ్ సింగ్ వ్రాసిన సమాధానాన్ని నేడు స్విస్ రాయబార కార్యాలయం ద్వారా పంపించారు

శ్రీ స్వరణ్‌సింగ్ లేఖ అందినట్టు పాక్ రేడియో నేడు ప్రకటించి, అధికారుల స్థాయి చర్చలకు ఉపయుక్తమైనట్టు సమ్మతం తెలిపినట్టు వెల్లడి చేసింది.

హక్సర్ ఢాకా పయనం

పాకిస్తాన్‌తో ఈనెల అధికారులస్థాయి చర్చలు జరగనున్నదృష్ట్యా శ్రీమతి ఇందిరాగాంధీ ప్రత్యేక ప్రతినిధి శ్రీ పి.ఎన్ హక్సర్ ఈనెల 6వతేదీన ఉన్నతస్థాయి చర్చల నిమిత్తం ఢాకా వెడతారు

శ్రీనగర్‌లో విరాంతి తీసుకొంటున్న శ్రీ హక్సర్‌ను ప్రధాన మంత్రి అత్యవసరంగా పిలిపించి ఢాకాకు పంపిస్తున్నారు

పాకిస్తాన్‌తో అధికారులస్థాయి చర్చల సందర్భంగా మనం అనుసరించవలసిన విధానాన్ని గురించి శ్రీ హక్సర్ బంగ్లా నాయకులతో మాట్లాడతారు.

పాకిస్తాన్ నుండి క్రిందటి నెల వచ్చిన లేఖలో ఈ చర్చలు తమ దేశంలో జరగాలని సూచించడం జరిగింది ఐతే చర్చలు జరిగేప్పుడు తాము దగ్గరలోనే ఢాకాన్నభిప్రాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈచర్చలుఇండియాలోనే జరగాలని కోరుతున్నది

ఈ నెల మధ్యకాలంలో చర్చలు జరగాలని శ్రీ స్వరణ్‌సింగ్ తమ లేఖలో సూచించారు ఐతే పాక్ రేడియో ఈ విషయం బెప్పకుండా, చర్చల తేదీ, సమావేశస్థలం ఇంకా తెలలేదని పేర్కొన్నది

పాక్ యుద్ధ ఖైదీలు, పాకిస్తాన్‌లోని బెంగాలీలు, బంగాదేశ్‌లోని పాకిస్తానీయుల సమస్యను గురించి అధికారులస్థాయి సమావేశంలో చర్చించవలసి ఉన్నది బంగ్లాదేశ్ ఇండియా సంయుక్త ప్రకటన ఈచర్చలకు ప్రాతిపదిక అవుతుంది

శ్రీ హక్సర్ వెంట ఢాకావెళ్లే బృందంలో శ్రీ కె పి ఎస్ మీనన్, శ్రీ ఎ ఎన్. బిడ్ కూడా ఉంటారు.

బొంబాయిఎక్స్‌ప్రెస్‌కు డిసెల్ ఇంజను

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్ జూలై 3

ఈ సంవత్సరం నవంబర్ ఒకటవతేదీ నుండి సికిందరాబాద్ బొంబాయి ఎక్స్‌ప్రెస్ రైలును డిసెల్ ఇంజన్‌తో నడుపుతారు.

దక్షిణమధ్యరైల్వే చీఫ్ అప్ రేటింగ్ సూపరింటెండెంట్ ఈ సమాచారాన్ని తెలిపారు

కొల్హాపూర్‌పూనెమధ్య ఆదనంగా ఎక్స్‌ప్రెస్‌రైలును ప్రవేశపెట్టడానికి నెం 247/298 వాస్కోలోడా ప్యాసింజరును మిరాజ్‌వరకు పొడిగించడానికి లోండా మిరాజ్‌మధ్య ఎక్స్‌ప్రెస్‌టయినుగా నడిపడానికి కూడా రైల్వేల యాజమాన్యం ఉద్దేశించినది

విజయవాడకువెళ్లే విజయవాడనుండి కన్నే ఎక్స్‌ప్రెస్ ఉయిలతో సికిందరాబాద్ బొంబాయి ఎక్స్‌ప్రెస్‌ను కూడా కలిపడానికి ప్రతిపాదనలుంది

నాయకత్వానికిగుజరాత్ ఆర్థికమంత్రి పోటీ

అహ్మదాబాద్, జూలై 3 (యు ఎన్ ఐ)

గుజరాత్ లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వానికి పోటీదేయాలని నిర్ణయించుకున్నట్టు రాష్ట్రపభుత్వవర్గం నాయకులలో ఒకరు అర్థశాఖమంత్రి అయిన శ్రీ కాంతిలాల్‌ఘియా ప్రకటించడంతో గుజరాత్ కాంగ్రెస్‌లో ఉద్యమతరంగాలు కొత్తమలుపు తిరిగాయి శ్రీ కాంతిలాల్ అభ్యర్థిత్వాన్ని తాము బలపరచవచ్చునని అధికారపక్ష ప్రతినిధి ఒకరు చెప్పారు

న్యూఢిల్లీ, జూలై 3 (యు ఎన్ ఐ)

భారత-పాకిస్తాన్ దేశాలమధ్య అధికారుల స్థాయి చర్చలు ఈనెలలో ఢిల్లీలో జరగాలని విదేశాంగమంత్రి శ్రీస్వరణ్ సింగ్ సూచించినట్టు తెలుస్తున్నది

పాకిస్తాన్ రక్షణ, విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీఅజీజ్ అహ్మద్ గత జూన్ 23వ తేదీన వ్రాసిన లేఖకు శ్రీ స్వరణ్ సింగ్ వ్రాసిన సమాధానాన్ని నేడు స్విస్ రాయబార కార్యాలయం ద్వారా పంపించారు

శ్రీ స్వరణ్‌సింగ్ లేఖ అందినట్టు పాక్ రేడియో నేడు ప్రకటించి, అధికారుల స్థాయి చర్చలకు ఉపయుక్తమైనట్టు సమ్మతం తెలిపినట్టు వెల్లడి చింది.

హక్సర్ ఢాకా పయనం

పాకిస్తాన్‌తో ఈనెల అధికారులస్థాయి చర్చలు జరగనున్నదృష్ట్యా శ్రీమతి ఇందిరాగాంధీ ప్రత్యేక ప్రతినిధి శ్రీ పి.ఎన్ హక్సర్ ఈనెల 6వతేదీన ఉన్నతస్థాయి చర్చల నిమిత్తం ఢాకా వెడతారు

శ్రీనగర్‌లో విరాంతి తీసుకొంటున్న శ్రీ హక్సర్‌ను ప్రధాన మంత్రి అత్యవసరంగా పిలిపించి ఢాకాకు పంపిస్తున్నారు

పాకిస్తాన్‌తో అధికారులస్థాయి చర్చల సందర్భంగా మనం అనుసరించవలసిన విధానాన్ని గురించి శ్రీ హక్సర్ బంగ్లా నాయకులతో మాట్లాడతారు.

పాకిస్తాన్ నుండి క్రిందటి నెల వచ్చిన లేఖలో ఈ చర్చలు తమ దేశంలో జరగాలని సూచించడం జరిగింది ఐతే చర్చలు జరిగేప్పుడు తాము దగ్గరలోనే ఢాకాన్నభిప్రాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈచర్చలుఇండియాలోనే జరగాలని కోరుతున్నది

ఈ నెల మధ్యకాలంలో చర్చలు జరగాలని శ్రీ స్వరణ్‌సింగ్ తమ లేఖలో సూచించారు ఐతే పాక్ రేడియో ఈ విషయం బెప్పకుండా, చర్చల తేదీ, సమావేశస్థలం ఇంకా తెలలేదని పేర్కొన్నది

పాక్ యుద్ధ ఖైదీలు, పాకిస్తాన్‌లోని బెంగాలీలు, బంగాదేశ్‌లోని పాకిస్తానీయుల సమస్యను గురించి అధికారులస్థాయి సమావేశంలో చర్చించవలసి ఉన్నది బంగ్లాదేశ్ ఇండియా సంయుక్త ప్రకటన ఈచర్చలకు ప్రాతిపదిక అవుతుంది

శ్రీ హక్సర్ వెంట ఢాకావెళ్లే బృందంలో శ్రీ కె పి ఎస్ మీనన్, శ్రీ ఎ ఎన్. బిడ్ కూడా ఉంటారు.

కొత్త మంత్రివర్గంలో చేరాలని పాండేకు అధిష్ఠానవర్గం సూచన

న్యూఢిల్లీ జూలై 3 (యు ఎన్ ఐ)

శ్రీ అబ్దుల్‌గఫూర్ నాయకత్వానగల బీహార్ నూతన మంత్రివర్గంలో చేరవలసిందిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండేను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం మరోసారి కోరినట్టు పార్టీవర్గాలవారు నేడిక్కడ చెప్పారు

అయితే ఈ విషయంలో శ్రీ పాండే ఏమి నిర్ణయించుకున్నారో ఇంతవరకుకూడా తెలియదని వారు పేర్కొన్నారు అధిష్ఠానవర్గం అభిప్రాయానికి వ్యతిరేకంగా శ్రీ పాండే ప్రవర్తించకపోవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు గఫూర్ మంత్రివర్గంలోచేరవలసిందిగామొదటదేసిన సూచనను పాండేఖ తకు ముందు తోసిపుచ్చారు

రైల్వేమంత్రి శ్రీ ఎల్ ఎన్. మిశ్రా అనుయాయులతోనే కొత్త మంత్రివర్గం నిండిపోయినందున శ్రీ పాండే అసంతృప్తి పూర్తిగా అసంతృప్తి చెందారు మంత్రివర్గంఏర్పాటు సందర్భంలో తమను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టు వారు భావపడుతున్నారు.

అయితే పొరుగువర్గంలోని అసంతృప్తిని తొలగించడానికై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీదండ్ దత్తాత్రేయ యాదవ్ శ్రీ పాండేతో ఆయన మద్దతుదారుడు శ్రీరామలఖన్‌సింగ్ యాదవ్‌తో నేడిక్కడ చర్చలు జరిపారు.

శ్రీ ఎల్.ఎన్ మిశ్రాతోనూ, శ్రీరామ్ లఖన్‌సింగ్ యాదవ్‌తోనూ సంయుక్త సమావేశాన్ని ఏర్పాటుచేసి పెండ్కు విషయంపై వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు కొత్త మంత్రివర్గానికి వారి సహకారం మద్దతును ప్రకటించినట్టు శ్రీ యాదవ్ అనంతర్యాత పత్రికలవారితో చెప్పారు

శ్రీ మిశ్రా అనుయాయులైన కొంత మంది బీహార్ కాంగ్రెస్‌పార్లమెంటు సభ్యులు నేడొక సంయుక్త ప్రకటన విడుదలచేసూ, శ్రీ కేదార్‌పాండే ఆయన అనుయాయులు తమ విషయి గురించి పునరాలోచనచేసి 'పరిస్థితిని అనుకూలంగా సర్దుకుపోవాలం'ని విజ్ఞప్తి చేసారు

సత్యజిత్‌రాయ్ చిత్రానికి 'గోల్డెన్ బేర్'

బెర్లిన్, జూలై 3 (ఎ. పి)

బెర్లిన్ చలన చిత్రోత్సవంలో పదర్శించిన సత్యజిత్‌రాయ్ చిత్రం "అసానీ సంకేత్"కు స్వర్ణ బహుమతి (గోల్డెన్ బేర్) లభించినట్టు నిర్ణేతల బృందం నేటి రాత్రి ప్రకటించారు

మానవజీవితంలో అదృష్ట దురదృష్టాలను ఇందులో చిత్రీకరించినతీరుకు కళాత్మకంగా ప్రాముఖ్యం ఉన్నదని బహుమతి నిర్ణేతలు పేర్కొన్నారు.

ఈ చిత్రానికి శ్రీ సత్యజిత్‌రాయ్ దర్శకత్వం వహించడమేగాక "స్క్రీన్‌ప్లే" కూడా వ్రాసారు

ఆహార పదార్థాలలో కల్తీ నివారణకు కేంద్ర పౌరమండలి యత్నాలు

గుల్జారీలాల్‌నందా వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 3 యు ఎన్ ఐ

ఆహార పదార్థాలు, ఔషధాలలో కలీని నిరోధించే నిమిత్తం వాటిని ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర పౌరమండలి భావిస్తున్నది

క్రమబద్ధమైన రీతిలో తనిఖీ చేసేదానివల్ల మంచి ఫలితాలు కలుగుతాయని భావిస్తున్నట్లు మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి ఎల్ నందా ఇక్కడ విలేకరులతో చెప్పారు.

"మిలావట్ హటావో" అనే వివాదంలో ఈ విషయంలో గతంలో అనేక చర్యలను ఆయన వివరించారు. వీటిని పంజాబ్ హర్యానా ఢిల్లీ, చండీగఢ్‌లో ప్రారంభించారు. ఈ సామాజిక సమస్యను నిర్మూలించడానికి మరిన్ని ప్రభావవంతమైన పథకాన్ని రూపొందించినట్టు ఆయన చెప్పారు

ఈపథకం వివరాలను మండలి రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వంలో ఇందుకు సంబంధించిన మంత్రిత్వశాఖలకు పంపినట్టు ఆయన తెలిపారు.

'కేంద్రంఏపరిష్కారాన్ని రూపొందించినా కట్టుబడి ఉండాలి'

ఆంధ్ర, తెలంగాణాప్రాంతాల సమైక్యతావాద శాసనసభ్యులకు పి. వి. నరసింహారావు సలహా

హైదరాబాద్, జూలై 3 (యు ఎన్. ఐ)

కేంద్రం ఎలాంటి పరిష్కారమార్గాన్ని రూపొందించినా దానికి కట్టుబడి ఉండవలసిందిగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన సమైక్యతావాదులను మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు నేడు ఉద్బోధించారు

సమైక్యతా వాదులైన శాసన సభ్యులను శ్రీ నరసింహారావు నేటి ఉదయం అల్పాహారానికి పిలిచి మాట్లాడారు కేంద్రహోమ్ మంత్రి శ్రీ దీక్షిత్ ఆగమన అనంతర పరిస్థితిని సమీక్షించారు

అనిశ్చితభవిష్యత్తులో ఒక సంతృప్తికరమైన పరిష్కారాన్ని రూపొందించాలని కేంద్రం త్వరగా అభిలషిస్తున్నదనీ అట్టి పరిష్కారానికి కట్టుబడి ఉండడం కాంగ్రెస్‌వాదులందరి కర్తవ్యమని ఆయన వారికి నచ్చచెప్పారని తెలుస్తున్నది.

సదస్సులు జరపాలని ఆంధ్రకాంగ్రెస్ వేర్పాటువాదుల నిర్ణయం

హైదరాబాద్, జూలై 3 (యు ఎన్ ఐ)

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకోసం కార్యక్రమాన్ని రూపొందించేందుకు మండలాలవారిగా వేర్పాటువాదుల సదస్సులు ఏర్పాటుచేయాలని ప్రత్యేకఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణసమితి నిర్ణయించింది

ఇటీవల జరిగిన ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణసమితి కార్యవర్గ సమావేశంలో ఈమేరకు నిర్ణయం జరిగినట్లు సమితి పధానకార్యదర్శి శ్రీ ఏ కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ పత్రికావిలేకరులతో చెప్పారు. కార్యవర్గ సమావేశం తీర్మానాలను ఆయన పత్రికలకు విడుదల చేసారు

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి, తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ సంయుక్త సమావేశానికి ముందు వేర్పాటువాద శాసనసభ్యులను పూర్తిగా సమీకరించే నిమిత్తం ఆంధ్ర కాంగ్రెస్ కార్యచరణ సమితి సభ్యులు వివిధ జిల్లాలలో పర్యటించాలని కార్యవర్గం నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు

ప్రత్యేకఆంధ్ర ఆందోళన సందర్భంగా విద్యార్థులు తదితరులపై పెట్టిన కేసులన్నింటినీ ఉపసంహరించుకోవాలని కార్యవర్గం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది

సమ్మె చేసున్న ఆంధ్ర అనుబంధ కళాశాలల టీచర్ల పట్ల కార్యవర్గం సానుభూతి ప్రకటించింది వారి కోర్కెలను కార్యవర్గం పూర్తిగా బలపరచింది

శాంతిధామ్ గుహలో కొన్నివారాలు గడిపి నందా ఢిల్లీచేరిక

న్యూఢిల్లీ, జూలై 3 పి టి ఐ)

మాజీ కేంద్రమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఒక గుహలో అనేకవారాల పాటు గడిపి నేడు ఢిల్లీలో తిరిగి ప్రజల మధ్యకు వచ్చారు

కేరళలోని కన్నూరు జిల్లాలో ఉన్న శాంతిధామ్‌ఆశ్రమంవద్దగలమాదు మీద్దల గుహలో "పూర్ణ శాంతి తీసుకోవడానికి, ధ్యానంలోన్ని ఆత్మను పరిశుద్ధం చేసుకొనడానికి" ఇన్నివారాలు గడిపినట్టు ఆయన వివరించారు.

పాఠ్యగ్రంథ వివాదం కేరళలో తీవ్ర పరిణామాలకు దారితీస్తున్న సూచన

కొచ్చిన్, జూలై 3 యు ఎన్ ఐ)

ఒక పాఠ్యగ్రంథం విషయంలో ఉత్పన్నమైన వివాదంతో కేరళ రాజకీయ రంగంలో సంక్షోభ పరిస్థితి ఏర్పడినది

మిశ్రమ మంత్రివర్గంలో భాగస్వాములైన కాంగ్రెస్, ముస్లిం లీగ్‌ల మధ్య పెద్ద పగుళ్లు తప్పదన్నట్లు కన్పిస్తోంది.

జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్రకు సంబంధించిన 'భారత రత్నం' అనే ఉపవాచకాన్ని ఎనిమిదవ తరగతి పాఠ్యక్రమాన్ను డి తొలగిస్తూ కేరళ విద్యాశాఖ ఒక ఉత్తర్వు జారీ చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడినది.

విద్యాశాఖ ముస్లింలీగ్‌మంత్రి చేతుల్లో ఉన్నది

"స్వాతంత్ర్య సముపార్జనకోసం భారత ప్రజలు ఎన్నో పాట్లు పడుతుండగా మహమ్మదలీఖాన్నా పాకిస్తాన్ ఏర్పాటుకోసం కృషి చేయడంపల, ఆయన నాయకత్వంలో మతోన్మాద ముస్లిం లీగ్ బలంపుంజుకోవడంపట్ల" జవహర్‌లాల్ నెహ్రూ వ్యతిరేకం చేసిన ఆందోళనను ప్రెగ్రంథంలో ఉదహరించారు

ముస్లిం లీగ్‌నాయకత్వం లీగ్ అనుబంధిత సంస్థ అయిన ముస్లిం విద్యార్థుల సమాఖ్య ఈ అంశాలవల్ల అభ్యంతరం తెలిపారు

కేరళ విద్యార్థి సంఘం నాయకుని హెచ్చరిక

ఎనిమిదవ తరగతి పాఠ్యక్రమం నుండి "భారత రత్నం" అన్న ఉపవాచకాన్ని ఉపసంహరించాలని గైకొన్నట్లయితే హడ్డుకోడానికి కేరళ పభుత్వం అగీకరించకపోతే కేరళ విద్యార్థి సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన సాగిస్తుందని దాని అధ్యక్షుడుఎం ఎం హసన్ నేడు హెచ్చరించారు

విద్యార్థులకు పజలకు కూడా అత్యంత ముఖ్యమైన ఈ సమస్యపై కేరళ ముఖ్యమంత్రి శ్రీఅచ్యుతమీనన్ ఆయనమంత్రివర్గ సహచరులు ఎందుకు మౌనం వహిస్తున్నారో తనకు అర్థం కావడం కాదని హసన్ అన్నారు

ముస్లింలీగ్‌కు చెందిన విద్యామంత్రి మంత్రి వర్గంతో సంప్రదించకుండా ఈ ఉపవాచకాన్ని పాఠ్యక్రమం నుండి ఉపసంహరించాలని నిర్ణయం గైకొన్నారని హసన్ అన్నారు

ఈ పుస్తకాన్ని ఉపసంహరించాలని నిర్ణయించడం నవభారత నిర్మాతను గురించి అధ్యయనం చేయడపై పూర్తి నిషేధం విధించడమేనని హసన్ అన్నారు

ఆంథోనీ ప్రకటన

మిశ్రమ మంత్రివర్గంలో తమ భాగస్వామి అయిన ముస్లిం లీగ్‌ను సంతృప్తి పరచడంకోసం తమ పార్టీ చూపిక సూచనలకు తలొదిలాలిప్పదని కేరళ పి సి సి అధ్యక్షుడు ఎ కె.ఆంథోని నేడు అలప్పీలో అన్నారు

ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కాపాడేందుకు తమ పార్టీ అటువంటి పనిచేయ్యదని ఆయన అన్నారు

పాఠ్యక్రమంనుండి "భారతరత్నం" అన్న ఉపవాచకాన్ని ఉపసంహరించడాన్ని కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని ఆయన అన్నారు.

మంత్రివర్గ సహచరులతో సంప్రదించకుండా విద్యామంత్రి ఏకపక్షనిర్ణయంగైకొనడం సరికాదని ఆయన అన్నారు

ముస్లిం విద్యార్థి సమాఖ్య మొండి వైఖరి

8వతరగతి పాఠ్యక్రమంనుండి 'భారతరత్నం" ఉపవాచకాన్ని ఉపసంహరించాలన్న నిర్ణయాన్ని పీపమైన మార్చరాదని ముస్లిం లీగ్ అనుబంధసంస్థ అయిన ముస్లిం విద్యార్థి సమాఖ్య నేడు కేరళ మంత్రివర్గాన్ని కోరింది

కేరళ కాంగ్రెస్ అనుకూలసంస్థ అయిన కేరళ విద్యార్థి సమాఖ్య ఒత్తిడులకు కేరళ పభుత్వం లొంగిపోతే తీవ్ర పరిణామాలు సంభవించగలవని ముస్లిం లీగ్ విద్యార్థి సమాఖ్య హెచ్చరించింది

ముస్లిం జవహర్‌లాల్ నెహ్రూను స్వాతంత్ర్యయోధుడుగాను, కాంగ్రెస్ నాయకుడిగాను, దేశ ప్రధానిగాను గుర్తించాగాని ముస్లింం జాతీయ నాయకుడిగా ఎన్నడూ గుర్తించలేదని ఈ సమాఖ్య ఉపాధ్యక్షుడు సులేమాన్‌ఖాలిద్ అన్నారు ఈ విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే చారిత్రాలా ఆజాద్ రచనలను చదవవచ్చునని ఆయన అన్నారు

బొంబాయిలో కారవిల్ విమానానికి కొద్దిలో తప్పిన పెద్ద ప్రమాదం

బొంబాయి జూలై 3 (పి.టి ఐ)

న్యూఢిల్లీనుండి ఇక్కడికి వచ్చిన ఒక ఇండియన్ ఎయిర్‌లైన్స్ కారవిల్ విమానానికి నేటి రాత్రి, ఇక్కడ దిగుతుండగా కొద్దిలో పెద్ద ప్రమాదం తప్పింది. విమానంలోని ఎనిమిదుగురు ప్రయాణికులు కొంత విభ్రాంతి చెందినప్పటికీ సురక్షితంగా ఉన్నారు. విమానం దిగుతుండగా మండుచక్రమొకటి దెబ్బతిన్నదనీ, విమానానికి నిప్పు అంటుకున్నదనీ తలుస్తున్నది. అగ్నిమాపక శకటాలు వెంటనే విమానం వద్దకు వెళ్లి మంటలను ఆర్పివేశాయి

విమానం ఆగగానే పయాణికులందరూ కిందికి దూకారు దూకలేక పోయిన ఒక వృద్ధురాలిని సాటి పయాణికులు సహాయం చేసి కిందికి దించారు.

స్టేట్ బ్యాంక్ సిబ్బంది రెండవరోజు సమ్మె

హైదరాబాద్, జూలై 3

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు నిన్న ప్రారంభించిన సమ్మె నేడు కూడా కొనసాగింది యూనియన్ నాయకులు నలుగురిని సస్పెండ్ చేసినందుకు నిరసనగా సిబ్బంది ఈ నిరవధిక సమ్మె ప్రారంభించారు

సోన్‌పూర్ నదివరదల్లో 75 మంది బస్సు ప్రయాణీకుల మృతి

జైపూర్, జూలై 3 (పి టి ఐ)

అల్వార్‌నుండి రాజ్‌గఢ్‌కు 82 మంది పయాణికులను తీసుకువెడుతున్న బస్సు గతరాత్రి సోన్‌పూర్ నది వరద లో చిక్కుకోగా 75 మంది కొట్టుకుపోయారు

మిగిలిన ఏడుగురిని పమాదంనుండి కాపాడారు కొట్టుకుపోయినవారిలో 25 మంది మృతిదేహాలను బయటికి తీసినట్టు అధికారవర్గాలపల్ల తెలుస్తున్నది

సమాచారం అందినవెంటనే అల్వార్ కలెక్టర్ పోలీసులతోసహా ప్రమాదస్థానానికి వెళ్ళారు

కొట్టుకుపోయినవారి మృతదేహాలకోసమై గాలిస్తున్నారు

పూర్ణచంద్రరావు హత్య కేసులో ఏడుగురు ముద్దాయిల విడుదల

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, జూలై 3

కరీంనగర్ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ పెద్దూరి పూర్ణచందరావు హత్యకేసులో ఏడుగురు ముద్దాయిలను విడుదల చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది

శ్రీ పెద్దూరి పూర్ణచందరావు హత్యకు సంబంధించి ఆయన కుటుంబ కలహాలు ఉన్నవనీ, ఆయన్ను చేసిన ఇద్దరికంటే ఇతర ముద్దాయిలతో కలసి శ్రీ శెట్టిగిరిరావు కుట్రపన్నారనీ పోలీసు కమిషనర్ వాదించారు

కిషోలాల్ అడిషనల్ సెషన్స్ జడ్జి ఈ కేసును విచారించి శ్రీ శెట్టిగిరిరావు వరలో ఆరుగురు ప్రత్యక్షసాక్షుల విచారణ మరో ముద్దాయి నిర్దోషి అని సెషన్స్‌జడ్జి విడుదల చేసారు కడియాల రాజేందర్ రావు అనే ముద్దాయి పరారీలో ఉన్నాడు

ముద్దాయిల అప్పీలు తీర్పుగా పాసి క్యాషన్ వాద సత్య పికరంగా లేకపోవడమేకాక, సాక్షులను హైకోర్టు తప్పు పట్టింది

ప్రభుత్వ కాలేజీలలో అడ్మిషన్లు

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్ జూలై 3

జంటనగరాలలోని జూనియర్ కళాశాలల్లోనూ, హైదరాబాద్‌లోని పిజి కాలేజీలలోనూ 1973-74 విద్యాసంవత్సరం ఇంటర్మీడియట్ కోర్సులలో పవేశం కోరేవారికి రేపటినుండి దరఖాస్తు ఫారాలను ఇస్తారు

అర్హులైన అభ్యర్థులు ఆయా ప్రభుత్వ కాలేజీలలో రేపటినుండి ఉదయం 11గంటల మధ్యాహ్నం 3 గంటల మధ్య దరఖాస్తు ఫారాలను పొందవచ్చును

సాగర్ కాలువలకు 10వ తేదీన నీటి విడుదల

(ఆంధ్రభూమి విలేకరి)

విజయపురం జూలై 3

నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుండి ఈనెల 10వ తేదీన జవహర్, లాల్‌బహదుర్ కాలువలకు నీరు వదలుతారు.

నాగార్జున సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం ఉదయం 10 గంటలకు 503/80 అడుగులు ఉన్నది

లాల్‌బహదుర్ కాలువకు సంబంధించిన పనులు అరకొరగా ఉండటంవల్ల ఈసారి నీటి విడుదల ఆలస్యమైనదని తెలుస్తున్నారు కృష్ణా డెల్టాకు 15 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు

ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూలై 3 (ఎ ఎన్ ఎస్.

తెలంగాణా పాఠశాలలో మే, జూన్ నెలలలో జరిగిన ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలు వచ్చేవారంలో పకటిస్తారు ఈ పరీక్షలలో సుమారు 50 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలుస్తున్నది

గౌహతి సమీపాన రైలు ప్రమాదంలో పది మంది మృతి

గౌహతి జూలై 3 పి టి ఐ)

ఈశాన్య సరిహద్దు రైల్వేకు చెందిన లమ్డింగ్-గౌహతి విభాగంలో గతరాత్రి ఒక డీజిల్ గూడ్స్ రైలు ఐదు పట్టాలు తప్పిన సంఘటనలో పది మంది పయాణికులు మృతిచెందారు మరో ఐదుగురు గాయపడ్డారు

ఈ సంఘటన గురించి ఈ నెల 5న దర్యాప్తు జరుపుతారు

ఉస్మానియా సెనేట్‌కు 52మంది గ్రాడ్యుయేట్ అభ్యర్థుల పోటీ

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్ జూలై 3

ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్‌లోని 20సీట్లకు గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుండి 52మంది పోటీపడుతున్నారు పదిమంది అభ్యర్థులు నిన్న తమ నామినేషన్లను ఉపసంహరించుకోనడంతో రంగంలో వుండే వారి సంఖ్య 52కు తగ్గింది.

జీవితరహస్యాలతో సహా ప్రపంచనాయకుల పైపూర్తి సమాచార సేకరణ

సి.ఐ.ఎ. కార్యకలాపాలపై జాక్ ఆండర్సన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 3 యు ఎన్ ఐ)

ఎంక్రిప్టెడ్ పరికరాల సహాయంతో సంభాషణలు వినడం ఇతర రహస్య సమాచారాన్ని సేకరించడం నుండి కమ్యూనిస్టుదేశాల కమ్యూనిస్టేతర దేశాలతోసహా అన్ని దేశాలకు చెందిన పతి నాయకుని వ్యక్తిగత రహస్యాలు తెలుసుకొనే వరకూ అమెరికా గూఢచారి సంస్థ అనేకరకాల పద్ధతుల ద్వారా రహస్యాలు సేకరిస్తున్నట్టు పత్రికా రచయిత జాక్.ఆండర్సన్ తెలిపారు

వాషింగ్టన్ పోస్టుకు చెందిన "పెరెడ్" అనే పత్రికకు పంపినవారలో సి ఐ ఎ సంబంధించే పద్ధతులను ఆయన వివరించారు

ఇటీవలి త్రిపాంగ్రహసభ జరగడానికి పూర్వమే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు బ్రెజ్నేవ్ జీవిత చరిత్రకూడా సేకరించడానికి వీలైనంత సమాచారాన్ని సేకరించి ఆ సంస్థ నిక్సన్‌కు అందజేసిందని ఆయన వెల్లడించారు. బ్రెజ్నేవ్ ఆరోగ్యం, మానసిక ధోరణులనుండి క్రెమ్లిన్ రహస్యకుంభకోణాలవరకూ ఆ మొత్తం సమాచారాన్ని ఆ సంస్థ అందజేసింది

బెల్జియంలోని చెనా రాయబార కార్యాలయాన్ని మరో భవనంలోకి మార్చాలని తంత్రిల్లింపజేసే విషయం తెలియగానే, ఆ కొత్త భవనం పక్కనేవున్న భవనాన్ని అక్కడి సి ఐ ఎ ఏజెంటు అద్దెకు తీసుకున్నారు చెనీస్ రాయబార కార్యాలయంలోని సంభాషణలు తెలుసుకోవడానికి పరికరాలను అమర్చారు

రాయబార కార్యాలయం ఇంకా అక్కడకు మారకముందే ఆ ఏర్పాటు పూర్తిఅయింది ఆ తరువాత ఒక సంవత్సరానికి గానీ చెనీయులు అది కనిపెట్టలేదు

విదేశీ నాయకులపై గూఢచారులను నియమించడం, వారి రహస్య సమాచారాన్ని సేకరించడమనేది పరిపాటైనది. సమాచారం సేకరించడానికి సి ఐ ఎ ఏజెంటులు ఉంటార

పంచాంగం

బుధవారం, జూలై 4

స్వ స్తి శ్రీ చాంద్రమాన ప్రమాది నామసంవత్సర ఆషాఢ శుక్ల పంచమి రాత్రి గం 8-00ం వరకు తదుపరి షష్ఠి మఱి పొయంత్రం గం 4-48 నిఁల వరకు తర్వాత పుబ్బ వర్జ్యం సూర్యోదయం పూర్వం గం. 5-22 నిఁల నుండి ఉదయం గం. 6-58 నిఁల వరకు

దినమంతయు సర్వధారణముగా శుభము

ఉదయం కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ గృహ వసతియందు మార్పులకూ బంధుమిత్రుల నుండి సహాయపేక్షకూ శుభము

మధ్యాహ్న పొయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత నాటక చలనచిత్ర రంగ సంబంధ విషయములకూ పయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ ఐపారంగ సరళకూ శుభము

వ్యాపార రంగం. వెండి బంగారములు స్టాకులూ, షేర్లధర హెచ్చును నూనెలు, నూనె గింజలు, ప్రత్తి, జనపనార యథాతథముగానుండును

ఆంధ్రభూమి

బుధవారం 4, జూలై 1973

బీహార్ రాజకీయ ప్రహసనం

బహుళ ప్రయాసానంతరం కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంవారు బీహార్ ప్రజలకు కొత్త ముఖ్యమంత్రినైతే ఇవ్వగలిగారుగాని ఆయన ముఖ్యమంత్రి పదవిని ఎంతకాలం కాపాడగలరో ఎవరూ చెప్పలేరు:- నూతన ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్‌గారు ఢిల్లీ పెద్దల ఆశీర్వచనంతో ఏర్పాటు చేసిన 15గురు సభ్యుల మంత్రి మండలిలో ఇద్దరు ఆదివాసీయులు—అనగా గిరిజనులు—ఉన్నారు:- ఇద్దరిలోనూ ఒకాయన చాలా అందగాడైన నరకుడట:- అనగా అదిమజాతుల నృత్యాలూ, నాట్యాలూ ఆయనకు బాగా వచ్చునట:- చాలా గిరిజన సాంస్కృతిక ఉత్సవాలలో నాట్యంచేసి బహుమతులు అందుకున్నారట.- బహుశా "రాజకీయ నాట్యాలు" కూడా చక్కగా వచ్చునేమో తెలియదు:- మొత్తంమీద గఫూర్‌గారు తన మంత్రి మండలిలో ఒక డాన్సర్‌ని చేర్చుకోవడంలో ఎంతైనా ఔచిత్యం ఉంది:- ఇకనుండి ముఖ్యమంత్రిగా తాను కూడా ఢిల్లీ పెద్దల పాటకు నాట్యం చేస్తూండాలి:- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో అయా ముఠాల గానానికి సైతం నాట్యమాడుతూండాలి:- అంచేత ఒక నర్తకుడిని చేరదీయడం ఎందుకైనా మంచిది:- మొదటి విడత 16గురు మంత్రులూ ప్రమాణ స్వీకారం చేసిన వెన్వెంటనే, ఒక విలేకరి కుతూహలం ధాచుకోలేక, "తక్కిన భాగాన్ని అనగా స్టేట్ మంత్రుల్నీ, డెప్యూటీ మంత్రుల్నీ ఎప్పుడు నియమిస్తారు" అని ప్రశ్నిస్తే జనాబ్ అబ్దుల్‌గఫూర్‌గారు యిలా సమాధానం చెప్పారు:- "ఇక్కడ [రాష్ట్ర] రాజధానిలో] ఏదీ జరగదు:- సకల నిర్ణయాల్నూ ఢిల్లీపెద్దలే తీసుకుంటారు:- కేంద్ర పార్లమెంటరీ బోర్డువారు తుదివిధేయాలు తీసుకుని, నాకు టెలిఫోన్‌ద్వారా తెలియచేస్తారు:- లేదా ఢిల్లీ పిలిపించి అక్కడ చెపుతారు"

అదీ సంగతి:- దాపరికంలేకుండా అంత స్పష్టంగా చెప్పేసిన జనాబ్ గఫూర్ నిజంగా మెచ్చదగిన మనిషి:- తన చేతిలో ఏముంది:- తను నిమిత్త మాత్రుడు తాను ఏదీ చెయ్యరు:- ఢిల్లీ పెద్దలే తనచేత అన్నీ చేయిస్తారు:- అలాంటి "కీలుబొమ్మ" ముఖ్యమంత్రి నంప్రాప్తించడం బీహార్ అదృష్టం కాదా:- బీహార్ మంత్రివర్గం "బొమ్మలాట ప్రదర్శనం వంటిదన్నమాట:- అధిష్ఠాన వర్గంవారు బొమ్మల్ని తెరమీద ఎక్కించారు:- తెరవెనుకనుండి తాళ్ళు లాగుతూంటారు:- నేపథ్యగానం, సంభాషణలూ, అన్నీ తెరవెనుకవాళ్ళే చూసుకుంటారు:- బొమ్మలు కాళ్ళూ చేతులూ కదిలిస్తున్నట్లూ, మాటాడుతున్నట్లూ, పాటపాడుతున్నట్లూ బీహార్ ప్రేక్షకులకు అనిపిస్తుంది:- కేవలం భ్రాంతి

జనాబ్ గఫూర్‌గారు బీహార్ రాజకీయాలలో చిరకాలంనుండి ఉన్నప్పటికీ - పేరు ప్రఖ్యాతులు లేని అనామకుడిక్రిందే లెక్క:- పార్టీలోగాని బాహుళ్యంగా రాష్ట్రంలోగాని, ఆయనకు పినరంత బలమూలేదు. పలుకుబడి అంతకంటెలేదు:- వెనక సీట్లలో కాలక్షేపం చేస్తూ వచ్చారు:- ఐతే, "ముఖ్యమంత్రిగారూ!" అని ఎవరో సూచనప్రాయంగా సంబోధించేసరికి అబ్దుల్‌గఫూర్‌గారు రాజకీయ నాట్యం మొదలు పెట్టారు:- ఓంప్రథమం ఆయన పేరు సూచించినది శ్రీ కేదార్‌పాండే.- అంతే తనకు "చాన్సు" ఉందని తెలియగానే తాండవం ప్రారంభించి, మొట్టమొదట పాండేగారినే నిశితంగా విమర్శించారు:- ముందుగా తనను సంప్రదించకుండా తన పేరు సూచించినందుకు పాండేగారిని మందలించారు:- శ్రీలలితనారాయణ మిశ్రాగారిని వేనోళ్ళ శ్లాఘించారు:- అంటే, అమాంతం మిశ్రాగారి ముఠాలో చేరిపోయారన్నమాట:- మిశ్రాగారిని ఆశ్రయిస్తే లాభిస్తుందని తెలుసును:- అంచేత, తన పేరు ప్రతిపాదించిన పాండేగారికి పే-ద్ద కుచ్చుటోపీ పెట్టేశారు

ఇల్లలుకగానే పండుగ కాదన్నట్లు, జనాబ్ గఫూర్‌గారు ముస్తాబు చేసుకుని, ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోగానే నరిగాడు:- ఆయన ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణంనుండీ రణగుణ ధ్వనులు ప్రారంభమైనాయి:- ముఠా తగాయిదాలు మొదలు:- కేదార్‌పాండేగారు ఆ రోజే ఢిల్లీ వెళ్ళి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారిని కలుసుకున్నారు:- గఫూర్‌గారు తన ముఠాకు తగిన ప్రాతినిధ్యం యివ్వకుండా అన్యాయం తలపెట్టారని ఫిర్యాదు చేశారు:- తమ వాటా మంత్రి పదవులు తమకు రాలేదట:- శ్రీమతి గాంధీగారు ఓపిగ్గా అంతా విని. "వర్కింగ్‌కమిటీ, పార్లమెంటరీబోర్డు-అందర్నీ సంప్రదించి, వాళ్ళ సలహా ప్రకారం మంత్రివర్గం ఏర్పాటైందంటే, ఔననుకున్నాను:- మీరు ఫిర్యాదు చేస్తున్నారు కనుక, సరే, చూస్తాను." అన్నారు:- అర్జంటుగా ఢిల్లీ రావలసిందని అబ్దుల్ గఫూర్‌గారికి వర్తమానం వెళ్ళింది:- జరూరుగా ఢిల్లీ రావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర రేగారికి కబురు పంపించారు:- ఆయన దేనికంటే, బీహార్ ప్రహసనానికి ఆయనే "ముఖ్య అతిథిగా" వ్యవహరించారు గనుక:- "రే"గారు హుటాహుటిన ఢిల్లీ వెళ్ళి, పాండేగారి మోర ఆలకించి "ఔను పాపం మీకు అన్యాయం జరిగినట్లే అనిపిస్తోంది" అంటూ ఓదార్చారు — ఇంతలో బీహార్ కాంగ్రెస్ శాసనసభ్యులు ఐదుగురు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ, కొత్త మంత్రివర్గం ఏర్పాటు చేసిన తీరు తెన్నులు చూస్తే త్వరలోనే మంత్రివర్గం తుఫానులో యిరుక్కోవడం ఖాయమని గట్టిగా హెచ్చరించారు

జనాబ్ అబ్దుల్‌గారికి అక్కడికి ఎందరు యజమానులున్నట్లు? ఢిల్లీ పెద్దల ఆజ్ఞల్ని శిరసావహించాలి:- శ్రీ లలితనారాయణ మిశ్రాగారినీ ఆయన ముఠానూ ప్రసన్నం చేసుకుని, వాళ్ళు చెప్పినట్లు నడుచుకోవాలి:- పాండే ముఠాకు ఆగ్రహం తెప్పించినా ప్రమాదమే:- తెరవెనుక ముఠాలు యింకా ఎన్ని ఉన్నాయో తెలియదు:- గఫూర్‌ను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోపెట్టడానికి ఎవరి కారణం వారిది:- అనామకుడు కనుక, చెప్పిన మాట వింటాడని మిశ్రా ముఠా అంచనా:- పాండే ముఠా సైతం గఫూర్‌ను బెదిరిస్తున్నది:- "మాకు నచ్చని పనులు చేస్తే, కుర్చీలోంచి దించేస్తాం" అంటున్నారు:- ఇన్ని విభిన్న వర్గాల్ని మెప్పించడం ఎవరితరం:- ఢిల్లీ పెద్దలు వేరే కారణం వలన గఫూర్‌ను అంగీకరించారు:- ఎంతైనా గఫూర్ ముస్లిమ్:- అంచేత ఉత్తరప్రదేశ్ ముస్లిమ్‌లు సంతోషిస్తారు:- వచ్చే ఎడాది అక్కడ జరగబోయే ఎన్నికలలో ముస్లిమ్ వోటర్లను ప్రసన్నం చేసుకోవచ్చునని ఢిల్లీ పెద్దల ఆశ;- ఇందులో ఏ ఒక్కరు కూడా, "బీహార్‌కు ఎలాంటి ముఖ్యమంత్రి అవసరం: బీహార్ ప్రజలను ఆదుకునే నాయకుడెవరు?"- అని ఆలోచించిన పాపాన పోలేదు:- బీహార్ ప్రజలు తిండి లేక, నీరు లేక, నరియైన పరిపాలన లేక, తమను పలకరించే నాధుడు లేక, అలమటిస్తున్నారు:- గఫూర్‌గారు అనుక్షణం తన కుర్చీ కాపాడుకునే ప్రయత్నంలోనే మునిగి తేలుతూంటారు:- ప్రజల గురించి ఆలోచించడానికైనా ఆయనకు తీరిక దొరకదు:- అంతవరకూ ఖాయం:- ఢిల్లీ పెద్దల రాజకీయ జూదం రానురాను దుర్భరంగా తయారైంది.

అలీగఢ్ యూనివర్సిటీ చట్టం సవరణల రద్దుకై ముస్లిమ్ లీగ్ విజ్ఞప్తి

లోపాల్, జూలై 3 (పి.టి.ఐ)

అలీగఢ్ ముస్లిమ్ యూనివర్సిటీ చట్టానికి ఇటీవల చేసిన సవరణలను రద్దు చేస్తే తప్ప కాంగ్రెస్-ముస్లిమ్ లీగ్ సంబంధాలు మెరుగుపడజాలవని లీగ్ అధ్యక్షుడు ఇబ్రాహీమ్ సులేమాన్ సేఠ్ పకటించారు

తమ పార్టీ దినదినాభివృద్ధి చెందుతున్నదనీ సత్యత్వం ఏనాడో కోటి దాటిందనీ ఆయన అన్నారు

ముస్లిమ్ యూనివర్సిటీ చట్టాన్ని సవరించడం ద్వారా అధికార కాంగ్రెస్ పార్టీ తాను లోగడ ఎన్నికల సమయంలో మైనారిటీలకు చేసిన వాగ్దానానికి భంగకరంగా ప్రవర్తించిందని ఆయన అన్నారు

జనసంఘ తో ముస్లిమ్‌లీగ్‌కు లోపాయకారీ సంబంధాలేవీ లేవనీ ఇటువంటి సంబంధాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన పకటనకు ఎట్టి ఆధారం లేదనీ శ్రీ సులేమాన్ సేఠ్ అన్నారు

మన దేశంలో ముస్లిమ్ మైనారిటీ వర్గాల వారికి న్యాయం జరుగడం లేదని ఆయన ఫిర్యాదు చేసారు

'పుష్కర్' ఎరువుల విక్రయానికి వి.కె. రావు ప్రారంభోత్సవం

విజయవాడ, జూలై 3 (పి.టి.ఐ)

ఆంధ్ర పదేశ్‌లో హెక్టార్‌కు 19 కిలోల 300 గాముల రసాయనిక ఎరువులను వాడుతున్నారని మిగతాదేశంలో హెక్టార్‌కు 128కిలోల 400 గాముల రసాయనిక ఎరువులే వాడుతున్నారని గవర్నర్ సంహాదారు వి.కె. రావు తెలిపారు మన రాష్ట్రంలో రైతులు కొరినంతగా ఎరువులు సరఫరా కావడంలేదని ఆయన అన్నారు

గజువాడకు పది కిలోమీటర్ల దూరంలోగల తాడేపల్లిలోకల కృష్ణా ఎరువుల కర్మాగారం ఉత్పత్తి చేసే 'పుష్కర్' అనే ఎరువుల విక్రయానికి శ్రీ వి.కె. రావు ప్రారంభోత్సవం చేశారు ఈ ఫ్యాక్టరీ అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ అనుబంధ సంస్థ

ఆహార ధాన్యాల ఉత్పత్తికి ఎరువులు ప్రధాన అవశ్యకమని ఎక్కువ పంటను పండించి అధిక లాభాలను ఆర్జించడానికి ఎరువులను వాడటం అవసరమని రైతులు గ్రహించారని శ్రీ వి.కె. రావు అన్నారు

ఎరువుల సరఫరా పరిస్థితి బాగు లేనందున ప్రభుత్వం ఎరువుల పంపకాన్ని క్రమబద్ధం చేస్తున్నదని, ఒక ప్రాంతానికి ఎక్కువ ఎరువులను సరఫరాచేసే బదులు అధిక ప్రాంతాలకు ఎరువులను అందించడానికి సంకల్పించినదని ఆయన వివరించారు

అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ ఈ ఎరువుల కర్మాగారాన్ని ఏర్పరచినందుకు గవర్నర్ సంహాదారు పశంసలను అందించారు

ఎ. సి. సి ఎరువులు-సిమెంట్ మార్కెటింగ్ విభాగం మేనేజర్ వి.ఎన్. కేస్కార్ ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు ఇది సంవత్సరానికి 50వేల టన్నుల ఎరువుల ఉత్పత్తి చేయగలదని ఆయన అన్నారు

సి.ఐ.ఎ. కార్యకలాపాలు

(12వ పేజీ తరువాయి)

సేకరించింది రహస్య సమావేశంలో ఆర్థిక విషయాలపై పాలమధ్య తీవ్ర వర్గాల విభేదాలను సైతం ఆగాధవారి సంస్థ సేకరించింది

అంతర్జాతీయ రంగంలో ప్రాబల్యం కోసం పెనుగులాటలు సాగుతున్న నేటి వాతావరణంలో సకాలానికి సమాచారం అందడం ఎంతో ముఖ్యం "ఇజాయిలతో సంపూర్ణయుద్ధం తథ్యమని ఈజిప్ అధ్యక్షుడు సాదత్ ఎన్నిసార్లు పకటనలు చేసినా "అన్నీ కేవలం కబుర్లే" అని ముందుగానే సి.ఐ.ఎ. సమాచారం పంపింది

పముఖ రాజకీయ నాయకులకు సంబంధించి పతికలలో వచ్చేవార్తలన్నిటినీ సేకరించి ఆ రాజకీయనాయకుల చరితకు సంబంధించిన విభాగానికి పంపుతారు

రంగంలో ఉండేఏజెంటు వదంతుల నుండి వాస్తవాలవరకూ అన్నిటినీ సేకరించి పంపుతారు. వాషింగ్టన్‌లోని పధాన కార్యాలయంలోని నిపుణులు కూర్చుని వాటన్నిటినీ పరిశీలించి అసలు విషయాలను నిర్ధారిస్తారు.

నాయకుల జీవితాలకు సంబంధించిన అన్ని రహస్యాలనూ ఏజెంట్లు సేకరిస్తారు ఆ నాయకులు పుట్టి పెరిగిన సామాజిక, భౌగోళిక వాతావరణాలకు సంబంధించిన సమాచారాన్ని పధాన కార్యాలయంలోని ఒక కేంద్రంలో పరిశీలిస్తారు

మావో సేటుంగ్‌పై ఆకేంద్రం నివేదిక రూపొందించింది యువకుడుగా ఉన్నప్పుడు పర్యటనదేస్తూ మావో సేటుంగ్ దేశమంతా తిరిగి పజల దారిద్ర్యాన్ని అధికారుల అనినీతినీ స్వయంగా చూశాడనీ, అదే ఆయనలో విపవ జ్వాలరగల్పినదని 1920లో చైనాలో కమ్యూనిస్టుపార్టి ఏర్పాటుకు ఆయన పూనుకోవడానికి అదే కారణమని అనివేదికలో ఉన్నదని ఒక ఉదాహరణగా ఆండర్సన్ పేర్కొన్నారు.

సి.ఐ.ఎ సమాచారం పకారం విప్లవకారులందరినీ మావోయే నేటికీ నూటికి నూరుపాళ్ళు సత్యంగా ఉన్నారని తెలిసినట్టు ఆయన పేర్కొన్నారు

పపంచ నాయకుల ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని కూడా సేకరించే పద్ధతి ఉన్నది ఎద్దు నిపుణులు ఆ సమాచారాన్ని పరిశీలించి వారి అలవాటును సైకకని పెడతారు

సౌదీ అరేబియా రాజు పోవియట్ పధాని కోసిగిన్, కుర్దోకలపై కూడా అటువంటి పరిశీలన జరిపింది

జంటనగరాల సేవా సంస్థల కార్యక్రమాల సమన్వయానికై సూచన

రోటరీ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రసంగం

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, జూలై 3

జంటనగరాలకు చెందిన సేవాసంస్థలన్నీ ఒకచోట సమావేశమై ఒకరి అభివాయం మరొకరు తెలుసుకోవడమే కాకుండా తమ కార్యక్రమాలను సమన్వయ పరచుకోవాలని రాష్ట్ర పభుత్వ పధాన కార్యదర్శి శ్రీ ఎన్. భగవాన్‌దాస్ సూచించారు.

ఇక్కడి పెర్సిస్ హోటల్‌లో నేడు జరిగిన సికింద్రాబాద్ రోటరీ క్లబ్ నూతన కార్యవరం పదవీ స్వీకారోత్సవ సభలో మాట్లాడుతూ ఆయన పైమాదన చేసారు

అధ్యక్షపదవీ విరమణచేస్తున్న శ్రీ కె. పద్మనాభన్, నూతనాధ్యక్షుడు శ్రీ డి. సత్యనారాయణ చేత ప్రమాణ స్వీకారం చేయించారు జిమ్మి ఇటాలియా, పి.పి. హీరుభాన్‌లను తదితరులు పసంగించారు

శ్రీ పి.పి.సి ఇగువ ముఖ్యఅతిథులకు సరకు పరిచయంచేసారు శ్రీ జగదీశ్ మోహన్‌లాల్ వందనసమర్పణ చేసారు

ప్రైవేట్ కంపెనీ ఖర్చుతో నిక్సన్ కోసం ఆటస్థలం నిర్మాణం

వాషింగ్టన్, జూలై 3 (యూపిఐ)

దక్షిణ కాలిఫోర్నియాలో సాన్‌క్లెమెంటులో నిక్సన్‌కుగల ఎస్టేట్‌లో ఆయన కోసం గోల్ఫ్ ఆటస్థలాన్ని స్కాట్‌లాన్ పొడక్ట్స్ కంపెనీవారు ఉచితంగా నిర్మించి ఇచ్చారని సుపసిద్ధ పతికా రచయిత జాక్ అండర్సన్ వాషింగ్టన్ పోస్టులో వాసిన వ్యాసంలో వెల్లడించారు "పైవేటుగా గోల్ఫ్ ఆటలో సహకరించుటకు సంఘం" పక్షాన ఈ ఆటస్థలాన్ని నిర్మించారనీ ప్రపంచంలో అత్యంత పెద్ద కంపెనీలలో ఒకటయిన ఇంటర్నేషనల్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫ్ కార్పొరేషన్‌కు అనుబంధ కంపెనీ అయిన "స్కాట్‌లాన్ పొడక్ట్స్ కంపెనీ" ఉచితంగా వితనాలు ఎరువులు సమకూర్చడమేగాక గడికూడా ఉచితంగా పెంచి సంవత్సరమైన ఆటస్థలాన్ని సమకూర్చిపెట్టనదని శ్రీ జాక్ ఆండర్సన్ వెలడించారు.

మహబూబ్‌నగర్‌లో విద్యుద్ఘాతంవల్ల ఒక వ్యక్తి దుర్మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, జూలై 3

మహబూబ్‌నగర్‌లో ఈ నెల 1న విద్యుద్ఘాతం తలిగి ఒక వ్యక్తి మరణించాడు నాగయ్య పేరుగల ఈ వ్యక్తి స్థానిక ఆర్టీకోటాకీస్ వద్దగలఎలక్ట్రిక్ సంస్థనున్ని అనుకొని నడుచున్న సందర్భంలో ఈ పమాదం జరిగింది

కర్నూలులో లెక్చరర్ ఇంట దొంగతనం

కర్నూలు, జూలై 3 (యు ఎన్ ఐ.,పి టి ఐ)

స్థానిక వైద్య కళాశాల అధ్యాపకుడు శ్రీ వెంకటసుబ్బయ్య ఇంటిలో నిన్న రాత్రి దొంగలపడి మంగళ సూత్రంతోసహా 1500 రూపాయలు విలువచేసే నగలను దోచుకున్నారు

బలమైన ఆయుధాలతోవచ్చిన దొంగలు ఇంటిలో ఉన్న వారిని బెదరించి నగలను అపహరించుకపోయారని పోలీసులు చెప్పారు

గృహ యజమాని ఇంట్లోనుండి ఎలాగో తప్పించుకుని వెలుపలికి వచ్చి కేకలు పెట్టడంతో దొంగలు పారిపోయారు

దొంగల ఆచూకీ తియడంలో తోడ్పడడానికి హైదరాబాద్‌నుండి పోలీసు జాగిలాలను రప్పించారు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు

నిజామాబాద్‌లో పప్పు బియ్యం బస్తాలు జప్తు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూలై 3

నిజామాబాద్ లవాసిలార్ శ్రీనివాసరావు సత్మ్రవీసి గంజ్ రెడ్డి గేట్ సమీపంలోని ఒక బియ్యం మిలుపై దాడి జరిపి 220 బస్తాల పప్పును, 140 బస్తాల బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినందున జప్తు చేశారు ఈ ధాన్యం ధర 40 వేల రూపాయలవరకు ఉంటుందని అంచనా

జిల్లాకలెక్టర్ అధికారి శ్రీ ఎం. గోపాల కృష్ణరావు పర్యవేక్షణలో ఈ దాడి జరిగినది

అగ్రరాజ్యాల మధ్య శాంతియుత సహజీవనమే వివేకవంతం

సోవియట్ ప్రధాని కోసిగిన్ ప్రకటన

వియన్నా, జూలై 3 (యుఎన్ఐ)

పపంచ దేశాల సెనికశక్తికి సంబంధించిన పస్తుత వాసవిక పరిస్థితి దృష్ట్యా ప్రపంచంలోని రెండు వ్యవస్థల మధ్య సంబంధాల అభివృద్ధికి శాంతియుత సహజీవనమే వివేకవంతమైన మార్గమని గుర్తించబడుతున్నదని సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ చెప్పారు

పసుతం ఆస్ట్రియా సందర్శిస్తున్న కోసిగిన్ తన గౌరవార్థం ఆస్ట్రియా ప్రధాని బ్రూనో క్రైస్కీ గతరాత్రి ఏర్పాటుచేసిన విందు సమావేశంలో పసంగిస్తూ, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నేవ్ అమెరికా ఫ్రాన్స్‌ల సందర్శనకు ప్రత్యేక ప్రాముఖ్యం కలదని చెప్పారని టాస్ వార్తాసంస్థ పకటించినది పసిడెంట్ నిక్సన్‌తో సోవియట్ నాయకుల చర్చలు, ఉద్రిక్తతలు మరింత సడలింపుతత్వాన్ని సహకారం పెంపొందడానికితోడ్పడగలదని ఆయన అన్నారు

ఆస్ట్రియా తటస్థవిధానానికి పాముఖ్యం కలదని కోసిగిన్ పశంసించారు

వాల్డ్‌గురోజుల అధికార పర్యటనపై నిన్న ఇక్కడకు వచ్చినసోవియట్ పధాని ఆస్ట్రియా అధ్యక్షుడు జొనాస్‌తో సమావేశమై స్నేహపూర్వక ధోరణితో సంభాషణలు జరిపారని "టాస్" పకటించినది

'కోర్కెలు తీరేవరకు వార్నర్ సిబ్బంది సమ్మె విరమణ అసాధ్యం'

ఐ ఎన్ టి యు సి. నాయకుడు సంజీవరెడ్డి పకటన

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాదు, జూలై 3

కార్మికుల సంఘటిత శక్తికి తట్టుకోలేక వార్నర్-హిందుసాన్ యాజమాన్యం వారు కొంత మంది తమ ఏజంట్ల సహాయంతో కార్మిక సంఘాన్ని విచ్ఛిన్నంచేసి ఆందోళనను అణచివేయడానికి పయత్నిస్తున్నదని రాష్ట్ర ఐ ఎన్. టి యు సి అధ్యక్షుడు శ్రీ జి సంజీవరెడ్డి నేడు ఆరోపించారు

వార్నర్-హిందుసాన్ సిబ్బంది సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ, యాజమాన్యం వారు కొంత మంది కార్మికులకు ఆశ కల్పించి లేదా బెదరి చి పనిలోకి రప్పించుకున్నంత మాత్రాన పోరాటం ఆగిపోదని ఆయన హెచ్చరించారు

కార్మికులసమస్యలు పరిష్కరించి పక్రశమలలో తిరిగి మామూలు పరిస్థితి నెలకొనేందుకుదోహదంచేసేబదులు యాజమాన్యం వారుకార్మికులపై వారి నాయకులపై కక్షసాధింపు పుతర్యలుపూనుకోవడం సబబుకాదని ఆయన అన్నారు. ఒకదిక్కు ఫ్యాక్టరీనే మూసివేస్తామని బెదిరిస్తూ మరోవైపు నయానభయాన కార్మికులను లొంగదీసుకోవడానికి ప్రయత్నాలు చేయడం విడ్డూరమని అన్నారు

తర్చలు ఫలప్రదమయ్యేవరకు వార్నర్ సిబ్బంది సమ్మెవిరమించే పసక్తి లేదని శ్రీ సంజీవరెడ్డి పునరుద్ఘాటించారు

విదేశీ సహకారంతో నిర్మాణమైన ఫ్యాక్టరీలో యాజమాన్యంవారు గుతాధిపత్యధోరణులను బాగాఅలవర్చుకున్నారని ఆగ్రహంగా ఐక్యతిక్కిన కార్మికుల శమశక్తిని దోచుకోవడానికై అలవాటు పడ్డారని మార్క్సిస్టుపార్టికి చెందిన కార్మిక నాయకుడు శ్రీ భాస్కరరావు అన్నారు ఇలాంటి సందర్భాలలో ఈపకపు కంపెనీలను జాతీయం చేయడానికై అన్ని కార్మిక సంఘాలు సంయుక్త పోరాటం సాగించాలని ఆయన సూచించారు

శ్రీయుతులు విలియంపాస్టో కుట్టి, నవాబ్‌మహమూద్‌ఖాన్, తదితరులు పసంగించారు

గత ఆదురోజులుగా నిరవధికనిరాహారదీక్ష జరుపుతున్న వార్నర్ సిబ్బంది సంఘార్యక్షుడు శ్రీ ఎం ఎఫ్ షరీఫ్ బలహీనంగా ఉన్నట్టు తెలుసున్నది

సమ్మెచేసున్న సిబ్బందికి మద్దతు పకటించడమేకాకుండా తోచిన మేరకు ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా సిబ్బంది సంఘం ప్రధానకార్యదర్శి అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తిచేసారు.

సంజీవయ్యకు దీక్షిత్ నివాళి

హైదరాబాద్, జూలై 3

స్వర్గీయ దామోదరం సంజీవయ్య గురించిన జ్ఞాపకాలు పొంగిపొర్లగల ఒకసావనీర్‌ను కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఇటీవల ఇక్కడకు వచ్చినపుడు ఆవిష్కరించారు

శ్రీ దీక్షిత్ ఈ సందర్భంలో పసంగిస్తూ స జీవయ్య దేశానికిచేసిన అపారసేవలకు నివాళులర్పించారు ఆయన కమశిక్షణను సద్వర్తనను శ్రీ దీక్షిత్ పశంసించారు

ప్రజా కార్యక్రమాల నిర్వహణలో, పరిపాలనా వ్యవహారాలలో శ్రీ సంజీవయ్య చూపిన పతిభను ఆయన శ్లాఘించారు.

జర్నలిజం పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువు పొడిగింపు

హైదరాబాద్, జూలై 3

జర్నలిజం పరీక్షలకు కూర్చొనే అభ్యర్థులు ఫీజు చెల్లించే గడువును పొడిగించినట్టు ఉస్మానియా విశ్వవిద్యాలయం తలియజేసింది ఈ ఫీజును ఈనెల 10 వరకు జుర్మానా లేకుండా చెల్లించవచ్చును

నిజామాబాద్‌లో నిరుద్యోగ సమస్యపరిష్కారానికి యత్నం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూలై 3

నిజామాబాద్ ఉద్యోగసాధక కేంద్రంలో పేరు నమోదు చేయించుకున్న ఉద్యోగార్థులలో 294 మంది ఆర్ట్స్, సైన్స్ పట్టభద్రులు, 173 మంది ఐటిఐ. శిక్షణ పూర్తి చేసిన వారు 3379 మంది మెట్రిక్యులేటు, 41 మంది ఎల్ సి ఇ 21 మంది ఎల్ ఎం ఇ, ఎనిమిదుగురు ఎల్.ఇ ఇ డిప్లొమా హోల్డర్లు ఉన్నారు

ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి స్వయం ఉపాధికల్పనా పథకాలను లేపట్టామని జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్ కె సురోయా చెప్పారు. ఈ పథకం కింద రెండు లక్షల పెట్టుబడికి మించని లఘు పరిశమల స్థాపనలో వారికి సహాయం అందజేసారు వారు పరిశమలను కాని, వ్యాపారాన్ని కాని ధైర్యంగా, ఆత్మ విశ్వాసంతో నడపడానికి వీలుగా వారికి ఆంధ్రపదేశ్ ఉత్పాదక మండలి ఆధ్వర్యంలో శిక్షణ నిస్తున్నారు ఈ విధంగా ఈ జిల్లా వారు 74 మందికి ఇదివరకే శిక్షణను ఇచ్చారు. వారు నెలకొల్పబోయే పరిశమలలో 1520 మందికి ఉద్యోగాలు దొరికాయి.

కర్నూలులో ఆర్థిక నేరాల కోర్టు

కర్నూలు, జూలై 3 (యు ఎన్ ఐ.,పి టి ఐ)

ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులను విచారించడానికి కర్నూలులో ఒక కోర్టు ఏర్పాటు చేయాలని ఆంధ్రపదేశ్ హైకోర్టు నిర్ణయించింది

ఈ కోర్టు ఈ నెల 16 నుండి పనిచేయనుంది

బంగ్లాదేశ్‌కు 3లక్షల విరాళం

భారత హైకమిషనర్ చెక్కు బహూకరణ

ఢాకా, జూలై 3 (ఇ.ఎన్.ఎ.)

బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ శ్రీ సుబిమల్‌దత్ 270,000 రూపాయల చెక్కును బంగ్లాదేశ్ విద్యాశాఖ మంత్రి యూసఫ్‌అలీకి నేడు బహూకరించారు

బంగ్లాదేశ్‌లోని రెండు వందల కళాశాలలో సైన్స్ లేబరేటరీలకు కావలసిన పరికరాలను, వసువులను సమకూర్చుకోవడానికి సైన్స్‌పరికరాల ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన యంత్రసామగ్రి కొనుగోలు చేసుకోవడానికిగాను భారతదేశంలోని బంగ్లాదేశ్ సహాయక సంఘం ఆ సొమ్మును విరాళంగా ఇచ్చినది.

క్రీడాభూమి

వింబుల్డన్ టెన్నిస్ పోటీలు:

కోర్ట్స్‌తో పోటీలో అమృతరాజ్ ఓటమి

వింబుల్డన్, జూలై 3 (ఎ.పి.)

వింబుల్డన్ టెన్నిస్ పురుషుల క్వార్టర్ ఫైనల్స్‌లో నేడు భారత క్రీడాకారుడు విజయ్ అమృతరాజ్ చెకోస్లోవేకియాకు చెందిన జాన్‌కోడ్ తో హోరా హోరీగా పోరాడి 6-4 3-6, 4-6, 6-3 7-5 స్కోరుతో ఓటమి చెందాడు.

రండున్నర గంటలసేపు ప్రేక్షకులకు అత్యంత ఆసక్తిదాయకంగా సాగిన ఈ పోటీలో విజయ గెలవవచ్చునని అనేకసార్లు భావించారు

ఆట ప్రారంభంలో కొంత జంకినప్పటికీ విజయ్ నెమ్మదిగా ధైర్యం కూడగట్టుకుని ప్రత్యర్థిపై దాడి ప్రారంభించాడు

మొదటిసెట్‌ను కోల్పోయిన తరువాత రెండు సెటను గెల్చుకుని ఆటలో ప్రత్యర్థిపై ఆధిపత్యం సంపాదించాడు.

నాల్గవసెట్ మధ్యవరకు విజయ్‌కు విజయము తథ్యమనే అన్పించింది కాని అప్పటి నుండి కోర్ట్ విజృంభించి నాల్గవసెట్‌ను గెల్చుకున్నాడు

చివరసెట్‌లో అంతిమ విజయం కోసం ఉభయులు సర్వశక్తుల్ని కూడగట్టుకుని ఆడారు అయితే చివరకు విజయ్‌ఆసెట్‌ను 7-5 స్కోరుతో కోల్పోయాడు. దానితో కోర్ట్స్‌కు విజయం లభించింది.

పట్టణాలలోని భ

ప్రభుత్వం పంపిణీచేసే వరి వంగడాల ధర ఎక్కువగా ఉందని విమర్శ

తక్కువీరుణాల పంపిణీపద్ధతినికూడా మార్చాలని రెవిన్యూ బోర్డుకు ఎం. నారాయణరెడ్డి విజ్ఞప్తి

నిజామాబాద్, జూలై 3

నిజామాబాద్ జిల్లాలో స్వయపాయ శాఖ వారు వరి వంగడాలను విపరీతమైన ధరకు సరఫరా చేస్తున్నారని కొన్ని పంచాయతి సమితులు కిలోకు 110 రూపాయలు పెట్టి వరి వంగడాలను కొనుగోలు చేస్తుండగా, వ్యవసాయశాఖవారు 130 రూపాయల వంతున అమ్ముతున్నారని శాసన సభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఇ. వి. రామిరెడ్డికి వ్రాసిన లేఖలో విన్నవించారు.

వ్యవసాయశాఖ, పంచాయతి సమితులు సరఫరా చేస్తున్న వరి వంగడాలు ఒకే తరగతికి చెందినవనీ, అయినప్పటికీ ధరలో 20 రూపాయల తేడా ఉందని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ వారు మిర్యాలగూడ ప్రాంతంలో సేకరించే వంగడాలు అసలు ధర 110 రూపాయలకన్న తక్కువగా ఉన్నప్పటికీ వ్యవయసాయదారులకు 130 రూపాయల చొప్పున విక్రయించడం, అలాగే అనావృష్టి పరిస్థితులవల్ల తీవ్రంగా నష్టపడిన వ్యవసాయ దారులనుండి లాభార్జనకు యత్నించడమే కాగలదని శ్రీ నారాయణరెడ్డి విమర్శించారు.

అంతేకాక బోధన్ తాలూకాలో రైతులకు అవసరాల తక్కువీరుణాలను నగదు రూపంలో చెలించకూడా, వ్యవసాయశాఖ నుండి వరి వంగడాలు సరఫరాకు పర్మిట్లు జారీ చేయడంవల్ల రైతులు అధికధర వంగడాలను తీసుకోవలసివస్తుందని విచారం వెలిబుచ్చుతున్నదని ఆ లేఖలో పేర్కొన్నారు.

రైతులు ఎక్కువ ధరకు వరి వంగడాలను కొనుగోలు చేయవలసిన అగత్యం లేకుండా చేయాలని, తక్కువీరుణాలను నగదు రూపంలో చెల్లించేటట్టు ఉత్తర్వు జారీ చేయాలని రవిన్యూ బోర్డు సభ్యునికి శ్రీ నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ప్రాథమిక విద్యకై 100 కోట్ల ఖర్చుతో కార్యక్రమం

కర్నూలు, జూలై 3 (యు ఎన్ ఐ)

ఐదవ పంచవర్ష కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యకై 100 కోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరుగుతుందని విద్యాశాఖకార్యదర్శి శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ ఇక్కడ తెలిపారు.

42 లక్షల మంది పిల్లలకు ప్రాథమిక విద్యాసౌకర్యం లభిస్తుందని, 50 వేల మంది సెకండరీ టీచర్ల నియామకం జరుగుతుందని ఆయన వివరించారు.

హరిజన, గిరిజన బాలలనుతగినంత మందిని స్కూళ్ళలో చేర్చలేక పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తంచేశారు. రానున్న ఐదు సంవత్సరాలలో వారిని అధిక సంఖ్యలో స్కూళ్ళలో చేర్చడానికి యత్నాలు జరగగలవని ఆయన అన్నారు.

రైల్వేస్టేషన్ మాస్టర్ల సమస్యలపై త్వరలో ప్రభుత్వానికి వివరణ

పార్లమెంటు సభ్యుడు రామావతారశాస్త్రి హామీ

సికింద్రాబాద్, జూలై 3

సికింద్రాబాద్ విభాగం రైల్వేస్టేషన్ మాస్టర్, సంఘం అత్యవసర సమావేశం ఇక్కడ ఎన్. పి. జి. బాబూరావు పాఠశాలలో జరిగింది. సంఘం ఉపాధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు శ్రీ రామావతారశాస్త్రి ఈ సమావేశంలో మాట్లాడుతూ స్టేషన్ మాస్టర్ల సమస్యలను గురించి రైల్వే మంత్రి, రైల్వే బోర్డు అధ్యక్షునికి వివరిస్తానని చెప్పారు.

ఉత్తర శాస్త్రులకు చెందిన పలువురు కార్మిక నాయకులు ఈ సమావేశానికి హాజరైనారు. అఖిలభారత రైల్వేస్టేషన్ మాస్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి ఎమ్, సింగ్ ఈ సమావేశానికి ముఖ్యతిథిగా విచ్చేశారు.

"వసుచరిత్ర"పై సాహిత్యోపన్యాసం

హైదరాబాద్, జూలై 3

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీవారు ఈ నెల 8వతేదీనాడు సాయంత్రం 6 గంటలకు తిలక్ రోడ్డులోని ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో వసుచరిత్ర ప్రాశస్త్యాన్ని గురించిసాహితీ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు సభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు వసు చరిత్రలో నృత్య గీతాదికళా విశేషములు అనే అంశంపై శ్రీ పట్టపర్తి నారాయణాచార్యులు వసు దంత ప్రాశస్త్యంపై శ్రీ రాజన్నకవి ప్రసంగిస్తారు.

వివిధ రాష్ట్రాల మధ్య హైకోర్టు జడ్జీల బదిలీకి ప్రతిపాదన

మద్రాసు, జూలై 3 (యు ఎన్ ఐ)

జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు వీలుగా హైకోర్టుల జడ్జీలను ఒక రాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి బదిలీ చేయాలనే ప్రతిపాదనను త్వరలో జరగబోయే వివిధ రాష్ట్రాల న్యాయశాఖల మంత్రుల సమావేశంలో పరిశీలిస్తానని మధ్య ప్రదేశ్ న్యాయశాఖ మంత్రి శ్రీ కృష్ణపాల్ సింగ్ కడిక్కడ అన్నారు.

ఈ ప్రతిపాదన ఇదివరలో కేంద్రం నుండి వచ్చినదేనని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్ ఎస్ రే మహారాష్ట్ర న్యాయశాఖ మంత్రి తదితర కేంద్ర మంత్రులు రాష్ట్రాల ముఖ్యులు ఈ అభిప్రాయాన్ని సమర్థించారని శ్రీ కృష్ణపాల్ అన్నారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ కరుణానిధి కూడా, న్యాయశాఖ మంత్రి శ్రీ ఎస్ మాధవన్‌తోనూ కేరళ సందర్శించినప్పుడు అక్కడ ముఖ్యమంత్రి శ్రీ కె అచ్యుతమీనన్‌తోనూ ఈ విషయాన్ని గురించి చర్చించానని ఆయన అన్నారు.

జిల్లా సెషన్స్ జడ్జీలకు పై స్థాయిగల న్యాయాధికారులకు అఖిల భారత స్థాయి కల్పించాలనే ప్రతిపాదనను తాను సమర్థిస్తున్నానని శ్రీ కృష్ణపాల్ అన్నారు.

ఎక్సయిజ్ అధికారిపై గుండాల దాడి

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, జూలై 3

సుమారు 15 మంది గుండాలు ముగ్గురు ఒకటి ఇచ్చటకు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో యున్న వెంకటాపురం గ్రామంలోని ఒక సారాదుకాణంమీదపడి అందులో అమ్మకంచేసిన యున్న వస్తువులను, తనిఖీ చేసిన యున్న అధికారి సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం ఎస్ హుస్సేనును, కొట్టిదుకాణంలోని సరకును పాడుచేసినట్లు దుర్వార్త అధికార రీత్యా అందిన సమాచారాన్ని బట్టి తెలిసినది. పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.

సుమారు రు 2000/-ల విలువ కలిగినట్లు అంచనా వేయబడింది. ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు.

అంతర్జాతీయ పరిస్థితిలో కొత్తమలుపు తెచ్చినబ్రెజ్నేవ్ నిక్సన్ శిఖరాగ్రచర్చలు

శాంతియుత సహజీవన సిద్ధాంతానికి విజయం చేకూరుతుందని మితవాదకమ్యూనిస్టుపార్టి హర్షం

న్యూఢిల్లీ, జూలై 3 (యు ఎన్ ఐ)

సోవియట్ కమ్యూనిస్టుపార్టి నాయకుడు బ్రెజ్నేవ్ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ శిఖరాగ్ర చర్చలు ఫలప్రదమైనందుకు భారత కమ్యూనిస్టు పార్టి కేంద్ర కార్యవర్గం తన హర్షం ప్రకటించింది.

కార్యవర్గం సభ్యులు రోజుల సమావేశాలు నిన్న ఇక్కడ ప్రారంభమైనాయి. నిన్నటి సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో సోవియట్-అమెరికా శిఖరాగ్ర చర్చలలో కుదిరిన పెక్కు ఒప్పందాల ఫలితంగా అంతర్జాతీయ పరిస్థితిలో అనుకూలమైన కొత్త మలుపు వచ్చిందని పేర్కొన్నారు.

ప్రపంచ శాంతికై సాగించే పోరాటానికి అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం గురించి మానవాళి అందోళన నివారించడానికి బహుళ్యమైన సూత్రాలవల్ల ఏర్పడిన కార్యావరణ అభిప్రాయపడింది. పద్నాలుగు యుద్ధ శకం అంతరించి, శాంతియుత సహజీవన సిద్ధాంతానికి పునరభిషేకం చేకూరిందని ఆ తీర్మానంలో చెప్పారు.

ప్రపంచం అంతటా సోషలిస్ట్ శక్తి శక్తులు సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు విస్తరంగాలలో తీవ్ర మైన పోరాటాల ద్వారా మరింత పురోగతి సాధించడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయనీ శిఖరాగ్ర సమావేశం ఒప్పందాల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ తీర్మానంలో చెప్పారు.

ఆ చరిత్రాత్మక సమావేశం ద్వారా చిన్న, పెద్ద, సంపన్న, వర్ధమాన అనే తేడాలతో నిమిత్తం లేకుండా అన్ని దేశాలు అపారంగా లాభపడగలవని పేర్కొన్నారు అయితే సామ్రాజ్యవాదానికి, వివిధ రూపాలలో దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి అన్ని దేశాలుతమ శక్తులను సంఘటిత పరచుకోవడం అవసరమని, వర్తమాన పరిస్థితిలో అనుకూలమైన కొత్తమార్పు కొని రావడానికి ప్రయత్నాలను సమన్వయపరచాలని ఆ తీర్మానంలో కోరారు.

ఈ ఘన విజయాలవల్ల అమెరికా సామ్రాజ్యవాద శక్తులు ఓడిన పక్షపాతి, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాన్ని, నిమాను ఏ మాత్రం సడలించడానికి వీలులేదని ఆ తీర్మానంలో హెచ్చరించారు.

ఇరాన్‌కు భారీ ఎత్తున ఆయుధాల సరఫరా దైగోగార్సికా దీవిలో నౌకా స్థావరం ఏర్పాటు సెంటోఖూటమి కార్యకలాపాలను తీవ్రతరం చేయడం, దేశంలో విధ్వంసక శక్తుల కుట్రలు ఎక్కువకావడం, అమెరికా సామ్రాజ్యవాదం ఎంత కపటమైనదో హెచ్చరిక చేస్తున్నవని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

శిఖరాగ్ర సమావేశం ప్రాముఖ్యాన్ని ప్రజాబాహుళ్యంలో ప్రచారం చేయడానికి సంఘటిత కృషి సాగించాలని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులకు శాంతి కాముకులకు దేశాభిమానులకు ఆ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

సెనెట్ కమిటీ ముందు నిక్సన్ సాక్ష్యం చెప్పబోరని ప్రకటన

వాషింగ్టన్, జూలై 3 (ఎ పి)

సెనేట్ కమిటి ప్రసుతం జరుపుతున్న దర్యాప్తు ముగిసిన తర్వాత, వాటర్‌గేట్ ఉదంతంపై అధ్యక్షుడు నిక్సన్ వివరించగలరనీ వైట్‌హౌస్ అధికార ప్రకటన పేర్కొంటున్నది.

పరిపాలనాధిపతిగా తనకు గల ప్రత్యేక హక్కుల దృష్ట్యా నిక్సన్ సెనేట్ కమిటి సమక్షంలో స్వయంగా వెళ్ళసాక్ష్యం ఇవ్వరు అంతేకాక ఆ కమిటి సభ్యులను అనధికారికంగా కలుసుకోబోరనీ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

వాటర్‌గేట్ వ్యవహారంపై నిక్సన్ ఏ రూపంలో వివరిస్తారో ఇంకా నిర్ణయించుకోలేదని సమాచార శాఖ అధికారి రొనాల్డ్ జేగ్లర్ తెలిపారు.

సెనెట్ కమిటి ముందుగాని, గ్రాండ్ జూరీ ముందుగాని నిక్సన్ హాజరుకావడం రాజ్యాంగం రీత్యా ఔచిత్యానికి భంగకరం కాగలదని ఆయన తెలిపారు.

బాలిక దుర్మరణానికి కారకుడైన లారీ డ్రైవర్‌కు శిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్ జూలై 3

హుజూరాబాద్ తాలూకా వల్లభాపూర్ గ్రామ సమీపాన గత జనవరి నెలలో అజాగ్రతగా లారీ నడిపి ఒక బాలిక దుర్మరణానికి కారకుడైన లారీ డ్రైవర్ తమిళనాడు, శివకాశికి చెందిన యస్ సుబ్బయ్యకు మూడు నెలల కఠిన కారాగార శిక్షవిధించినది..

హుజూరాబాద్ తాలూకా అంబాల, నేరళ్ళ గ్రామాలకు చెందిన జె గట్టయ్య కె ఎల్లయ్య కె. పెద్ద ఎలయ్య జి రాజయ్యలకు నేరేళ్ళకు చెందిన రెండు ఆవులను దొంగిలించిన నేరంపై హుజూరాబాద్ ఇన్‌చార్జి మున్సిఫ్ మెజిస్ట్రేట్ రెండు నెలల జైలు శిక్ష విధించారు

పై రెండు కేసులకు శ్రీ యం రఘునాథరావు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్నారు.

ఆంధ్రా యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాలలో 'కోరాడ' నృత్యప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జూలై 3

ఇక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయంఆర్ట్స్ కామర్స్ లా కాలేజీల సహస్రోత్సవ సందర్భంగా "నాట్యాచార్య" కోరాడ నరసింహారావు బృందం "మోహినీ భస్మాసుర, శివతాండవం నెమలి నృత్యం, తామాకలాపం, తరంగం" నృత్యాలను ప్రదర్శించింది

కుమారి ఎస్ రాణీ త్రివేణి, సుశీల సత్యం పాల్గొన్న ఈ నృత్య ప్రదర్శనలు అద్వితీయంగా ఉన్నాయి. కింగ్‌జార్జి ఆస్పత్రికి చెందిన డాక్టర్ సుజాతరెడ్డి బహుమతులు పంచిపెట్టారు

ట్రస్టుల నమోదుకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జూలై 3

మత, ధర్మకార్య సంస్థల నమోదుకు దరఖాస్తుచేసే గడువు ఈ సంవత్సరం ఆగస్టు 10వ తేదీవరకుగానీ, లేదా అప్పటికి ఆ సంస్థ ఏర్పాటైన ఒక సంవత్సరం పూర్తి కానట్లయితే ఒక సంవత్సరం పూర్తి అయ్యేవరకు పొడిగించబడింది పన్ను మినహాయింపు సౌకర్యాన్ని పొందదలచుకొన్న సంస్థలు ఇతర వివరాలతోపాటు నమోదుకై ఆదాయపు పన్ను కమీషనర్‌కు దరఖాస్తు చేసుకొనవలసి ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ల కొరకు, ఇతరసహాయం కొరకు వారు ఆదాయపు పన్ను అధికారిని గానీ ప్రజాసంబంధాల అధికారినిగానీ సంప్రదించవచ్చును.

రాష్ట్రంలో ప్రాథమిక విద్యకై 100 కోట్ల ఖర్చుతో కార్యక్రమం

కర్నూలు, జూలై 3 (యు ఎన్ ఐ)

ఐదవ పంచవర్ష కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యకై 100 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్ వి రాజగోపాల్ ఇక్కడ తెలిపారు.

42 లక్షల మంది పిల్లలకు ప్రాథమిక విద్యా సౌకర్యం లభిస్తుందనీ 50 వేల మంది సెకండరీ టీచర్ల నియామకం జరుగుతుందని అయన వివరించారు.

హరిజన, గిరిజన బాలలు తగినంత మందిని స్కూళ్ళలో చేర్చలేక పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తంచేశారు. రానున్న ఐదు సంవత్సరాలలో వారిని అధిక సంఖ్యలో స్కూళ్ళలో చేర్చడానికి యత్నాలు జరగగలవని ఆయన అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ బదిలీ

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, జూలై 3

మహబూబ్‌నగర్ జిల్లా రెవిన్యూ అధికారిగా ఉన్న శ్రీ టి నాగరత్నం తాత్కాలికంగా జిల్లా కలెక్టర్ పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇంతవరకు కలెక్టర్‌గా ఉన్న శ్రీ అసదుల్లా సయీద్ హైదరాబాద్‌కు బదిలీ కావడంవల్ల ఈ మార్పు జరిగింది.

శిక్షవేయగానే కోర్టునుండి పైరాన్ కొడుకు పరారీ

చండీగఢ్ జూలై 3 పి టి ఐ)

పంజాబ్ హర్యానా హైకోర్టు నాలుగు నెలలు సాధారణ జైలుశిక్షను విధించినట్టి కాంగ్రెస్ శాసన సభ్యుడు మాజీ ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ కుమారుడైన సురీందర్‌సింగ్ కైరాన్ వేటి ఉరయం వరకు పోలీసులకు లొంగిపోలేదు.

ఆదాయంపన్ను 277 సెక్షన్ క్రింద రెండు కేసులలో ఆయనకు చూపిశిక్షవేసారు ఈ రెండు శిక్షలు ఏక కాలంలో అమలు జరుగుతాయి.

జడ్జి తీర్పు ఇవ్వగానే సురీందర్‌సింగ్ తరపు న్యాయవాది నిందితుని బెయిలుపై విడుదలచేయాలని డివిజన్ బెంచికి అపీల్ దేనికోసేవరకు శిక్ష అమలును వాయిదా వేయాలని జడ్జిని కోరారు. కాని న్యాయమూర్తి ఆ అభ్యర్థనను అంగీకరించలేదు ఈలోగా కోర్టు గదినుండి కైరాన్ పోలీసుల కనుగప్పి వెళ్ళిపోయారు న్యాయమూర్తి నిందితుని త్వరలో పట్టుకొనడానికి చర్యలు తీసుకొనమని పోలీస్ అధికారులను ఆదేశించారు.

యూనివర్సిటీలో ప్రవేశాల గడువు

హైదరాబాద్, జూలై 3

ఉస్మానియా యూనివర్సిటీవారి ఎం ఎ, ఎం ఎస్‌సి ఎం కామ్, బి ఇడి, బి.జె, బి.యల్ యస్. యల్ యల్ బి. (ఉదయం సాయంత్రం) ఇతర పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా తరగతులలో ప్రవేశానికి దరఖాస్తులు పెట్టుటకే తేదీని జూలై 17 దాకా పొడిగించారు ఈ పొడిగింపు యూనివర్సిటికి చెందిన కాలేజీలకు కూడా వర్తిస్తుంది

నగరంలో ఆంధ్ర విద్యార్థుల ప్రయోజనాల రక్షణకు కొత్త సంస్థ

హైదరాబాద్, జూలై 3 (యు ఎన్ ఐ)

రాష్ట్ర రాజధానిలో ఆంధ్ర విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ, వృత్తి విద్యకళాశాలలతోసహా విద్యాసంస్థలలో వారికి పవేశాలు లభించేట్టు చూడడానికి "ఆంధ్రమహాసభ"అనే కొత్త సంస్థను ఇటీవల ఏర్పాటు చేశారు

గతనెల 12వ తేదీ కేంద్ర హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ కె సి పంత్ ఇక్కడ ఉన్న సమయంలో ఆంధ్ర మహాసభ ప్రతినిధులు ఆయనను కలసుకొని ఖంటనగరాలలో విద్యాసంస్థలలో పవేశాలకు సంబంధించిన పరిస్థితిని వివరించినట్టు ఆంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ వి ఆంజనేయులు నేడు జారీచేసిన ప్రకటనలో తెలిపారు

ఆంధ్ర విద్యార్థుల ఇబ్బందుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆ పతినిధులు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పరిశీలించగలమని శ్రీ పంత్ హామీ ఇచ్చారని ఆ ప్రకటనలో చెప్పారు.

యువజనోత్సవాల సందర్భంలో కవి సమ్మేళనం

హైదరాబాద్, జూలై 3

రాష్ట్ర యువజనోత్సవాలలో భాగంగా జరిగిన కవి సమ్మేళనానికి ప్రముఖ అధ్యక్షత కవి శ్రీ గజ్జెల మల్లారెడ్డి అధ్యక్షత వహించారు. సుమారు 32మంది యువకులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు ప్రపంచ యువజనోత్సవాల నినాదమైన 'సామాజ్యవాద నిరసన' అన్నదే ఆరాధి విషయం. యువకులు దాదాపు ఆంధ్ర పదేశ్ అన్ని ప్రముఖ పట్టణాల నుంచి వచ్చారు సామాజ్యవాదం యెడల తనుకున్న కసిని-ఆవగాహనను తమ కవితలలో స్ఫుటంగా వ్యక్తపర్చారు

డాక్టర్ అరిపిరాల విశ్వం, శశాంక గారలు న్యాయనిర్దేశకులుగా వ్యవహరించారు. వివరాలో అధ్యక్షులు శ్రీ గజ్జెల మల్లారెడ్డి నేటి కవిత్వ ధోరణుల నదాహరణ పూర్వకంగా వివరిస్తూ ఈనాటి పఠలోని కవులలో గల మంచి చెడులను కొంతవరకూ చెప్పారు శ్రీ శంకాక, శ్రీ అరిపిరాల విశ్వం కూడా ప్రసంగించారు

సమావేశ కర్త సన్నాహక సంఘ పతినిధి శ్రీ ఏటుకూరి ప్రసాద్ వందన సమర్పణతో దాదాపు 3 గంటలపాటు సాగిన కవిసమ్మేళనం ముగిసింది.

దర్శించండి!
చౌకధరలతో నాణ్యమైన ఆధునిక బట్టలకొరకు:
జియాజి సూటింగ్,
షర్టింగ్, డ్రెస్ మెటీరియల్
రోజువారి వాడుకకు మన్నిక గల సూటింగ్ కేవ షర్టింగ్, లాంగ్‌క్లాత్, పాపిలిన్, కేసిమెంట్, బెడ్ కవర్, డోర్ కర్టెన్, ఫర్నిషింగ్ మరియు ప్రింటెడ్ వెరైటీలు మిల్లుధరలతో పొందండి
JIYAJEE FABRICS
మిల్లుచే ఆమోదింపబడిన ఏకైక షోరూమ్
దీకొండ టెక్స్‌టోరియం
బృందావన్ బిల్డింగ్, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైద్రాబాద్ - 500001 ఫోను: 44196

నల్లులా?
శక్తివంతమైన
క్రొత్త టిక్-20
మామూలు స్ప్రేలు, వేడి నీళ్ళు, వెల్ల వేయటం, ఎండ వేయటం వల్ల చావని నల్లులను హతమార్చుతుంది
టిక్-20
జాగ్రత్త వహించండి
ASP/TH/T-10

ఇప్పుడు ట్రాన్సిస్టరు కోసం సరియైన బ్యాటరీ, ఫిలిప్స్... వారికి ట్రాన్సిస్టరు ఆమూలాగ్రంగా తెలుసు!
PHILIPS
అత్యుత్తమమైన ట్రాన్సిస్టరు బ్యాటరీ తయారుచేయుటకు ట్రాన్సిస్టరు రేడియో మరియు బ్యాటరీ రెంటిని గూర్చి తెలుసుకోవటం అవసరం.
మరి ఈ సమాచారము ఫిలిప్స్ వారి కన్నా అధికంగా ఇతరులకు తెలియదు—ప్రపంచమంతటా.
ఫిలిప్స్ వారి మరియొక ఉత్తమ ఉత్పత్తి!
ఫిలిప్స్
హైదరాబాదు మరియు సికిం దాబాదులకు డిస్ట్రిబ్యూటర్లు:
బెల్డె అసోసియేట్స్
